నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

గురువారం 14, డిసెంబర్ 2023 పేజీలు: 04



# నన్ను కలిసేందుకు అపాయింట్‌మెంట్ అవసరం లేదు

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి..

తొర్రూరు డిసెంబర్ 14 (నేటి ఫోకస్‌న్యూస్):

**తెలంగాణ ఎన్నికల ఫలితాల్లో** అనూహ్య పరిణామాలు జరిగాయి. ఓటమి ఎరుగని నేతగా పేరు తెచ్చుకున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావుకు ఈసారి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ముందునుంచి ఊహించినట్లే పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లిపై కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డి విజయం సాధించారు. అనూహ్యంగా పాలకుర్తి కాంగ్రెస్ టికెట్ దక్కించుకున్న యశస్విని రెడ్డి.. సుధీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న ఎర్రబెల్లి దయాకర్రావును ఓడించడం సంచలనంగా మారింది.. 26 ఏళ్ల యశస్విని రెడ్డి విజయంతో యువతలో నూతన ఉత్సాహం పెరిగింది.. ఎమ్మెల్యేగా గెలుస్తానని మిగతా 2లో..



## వరంగల్ పార్లమెంట్ బరిలో

# పంజా కల్పన



- తన 25 సంవత్సరాల ప్రభుత్వ ఉద్యోగ సర్వీస్‌ను పక్కన పెట్టి ప్రజాసేవలో మమేకం...
- మహిళా సాధికారత కోసం తన వంతు సహాయ సహకారాలు..
- ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ లో కొనసాగుతున్న.. పంజా కల్పనా
- పాలకుర్తి నియోజకవర్గం లో సూపరిచితురాలుగా కల్పన
- ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ కోఆర్డినేటర్ గా కొనసాగుతూ నిరుద్యోగ యువతి యువకులకు పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందించడంలో కీలక పాత్ర

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్) -డిసెంబర్ 13:

**పట్టణ కేంద్రానికి** చెందిన పంజా కల్పన ప్రస్తుతం బీఆర్ఎస్‌లో కొనసాగుతూ పాలకుర్తి నియోజకవర్గంలో సూపరిచితురాలు ఉంటూ త్వరలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ ఎస్సీ పార్లమెంట్ నియోజకవర్గం నుండి పోటీ చేయవచ్చు అని ప్రచారం జరుగుతుంది. మిగతా 2లో..

## ఘనంగా అయ్యప్ప స్వాముల మండల పూజ..



3వ పేజీలో..

## ఈ శివక్షేత్రం నాడు వెలవెల నేడు భక్తులతో కళకళ



2లో..

## నన్ను కలిసేందుకు అపాయింట్‌మెంట్

# అవసరం లేదు..



(మొదటిపేజీ తరువాయి..)

ఎప్పుడూ అనుకోలేదు. అలాంటిది పాలకుర్తి ప్రజల ఆశీస్సులతో అసెంబ్లీలో మొట్టమొదటిసారిగా అడుగుపెట్టాను.. చాలా సంతోషంగా ఉంది. అదే సమయంలో మా ప్రాంతాన్ని అభివృద్ధి పథకంలోకి తీసుకెళ్లడమే నా ప్రధాన లక్ష్యం కూడా. నేను పుట్టి పెరిగిందంతా హైదరాబాద్ లోనే.! ఇక్కడే బీటెక్ చదివాను. నాకు చిన్నప్పటి నుంచి రాజకీయ విషయాలంటే ఆసక్తి. అయితే, మా పుట్టింటి నుంచి కానీ అత్తింటి నుంచి కానీ ఎవరికీ రాజకీయ నేపథ్యం లేదు. మా అత్తమ్మ ఝాన్సీరెడ్డి మామయ్య రాజేందర్ రెడ్డి పాలకుర్తి పరిసర గ్రామాల్లో చాలా ఏళ్లుగా రకరకాల సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చర్లపాలెం గ్రామాన్ని దత్తత తీసుకొన్నారు. అక్కడ పేదల ఇళ్ల నిర్మాణం కోసం మూడు ఎకరాలు కొని గతంలో ప్రభుత్వానికి ఇచ్చారు. పాఠశాల భవనం, గ్రంథాలయ నిర్మాణాలను చేపట్టారు. ఇలా వాళ్లు నిర్వహిస్తున్న సేవాకార్యక్రమాలు, వారిపట్ల ప్రజలకున్న ప్రేమాభిమానాలే నన్ను గెలిపించాయి.

### అత్తమ్మ మామయ్య ధైర్యంతో...

నిజానికి మా అత్తమ్మ పోటీ చేయాల్సింది. కొన్ని కారణాల వల్ల ఆ స్థానంలో నన్ను నిలబెట్టారు. అత్తమ్మ మామయ్య వాళ్ల గుర్తూరు గ్రామంలో 70ఎకరాల స్థలంలో యువతకు స్కిల్ డేవల్పమెంట్ సెంటర్ నెలకొల్పే విధంగా ప్రణాళికలు చేపట్టారు.అక్కడే అనాథ, వృద్ధ ఆశ్రమాలను ప్రారంభించేందుకు సన్నద్ధమవుతున్నారు. ఆ ప్రాజెక్టు నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుంది. ఆమె ప్రతి విషయంలో నా వెన్నంటే ఉన్నారు....

### ప్రస్తుతం నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి..!

ఎన్నికల ప్రచార సమయంలో చాలా స్థానిక సమస్యలను గమనించాను. ముఖ్యంగా చాలా గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలకు సరైన భవనాలు లేవు. ఒకచోట డ్రైనేజీ సమస్య, మరొక చోట నీటి కొరత... ఇలా దృష్టికొచ్చిన వాటన్నింటినీ ఒక్కొక్కటిగా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తాను. మాటలు కాదు, చేతల ప్రజాప్రతినిధిగా పేరు తెచ్చుకోవడమే నా ముందున్న ప్రథమ లక్ష్యం.

# వరంగల్ పార్లమెంట్ బరిలో పంజా కల్పన..

(మొదటిపేజీ తరువాయి..)

17 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిని అంకితభావంతో నిర్వర్తించి రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అయిన పంజా కల్పన సమాజ సేవ చేయాలనే దృఢ నిశ్చయంతో 25 సంవత్సరాల తన సర్వీస్ ను ప్రభుత్వ ఉద్యోగాన్ని ఛేజించి గత ఐదు సంవత్సరాల నుండి సమాజ సేవే పరమావధిగా ముందుకెళ్తున్నారు.మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు యొక్క చారిటబుల్ ట్రస్ట్ కోఆర్డినేటర్‌గా సేవలందించి పాలకుర్తి నియోజకవర్గం ఇతర నియోజకవర్గం లో మండలాలకు చెందిన ఎంతోమంది నిరుద్యోగ యువతీ యువకులకు పోటీ పరీక్షలకు తర్ఫీదునిచ్చి వారిని ముందంజలో ఉంచడంలో వారు చాలా కృషి చేశారు. అదేవిధంగా ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు ద్వారా మహిళాలకు ఉచితంగా భోజన, వసతి కల్పించి టైలరింగ్‌లో శిక్షణ ఇప్పించి కుట్టుమిషన్లను పంపిణీ చేశామని వారు చెప్పారు. మహిళా సాధికారత కోసం తన వంతు సహకారం అందిస్తూ వారి సంక్షేమానికి తనకు



తోచిన విధంగా తోడ్పాటును అందిస్తున్నారు. గతంలో ప్రభుత్వ ఉద్యోగంలో కొనసాగుతున్నప్పుడు ఉద్యోగ సంఘంలో వివిధ పదవులను బాధ్యతగా నిర్వర్తించి ఉద్యోగ సంఘంలో కొనసాగేటప్పుడు వరంగల్ జిల్లాలోని వివిధ నియోజకవర్గాల్లో ఉన్నటువంటి మేధావులతో ఉపాధ్యాయ సంఘాలతో విద్యార్థులతో వివిధ కుల సంఘాలతో మహిళ సంఘాలతో నిరుద్యోగ యువతీ యువతతో మమేకమై సమస్యల పట్ల ఉద్యమించారని ఇలాంటి నిస్వార్థం ప్రజా సేవకురాలు సమాజానికి ఎంతో అవసరమని అందులో భాగంగానే వరంగల్ పార్లమెంటు స్థానానికి పోటీ చేయడానికి ఆసక్తి కనబరుస్తున్నారని తొర్రూర్ డివిజన్ చుట్టుపక్కల నియోజకవర్గం మేధావులు విద్యావేత్తలు కుల సంఘాలు యువజన సంఘాలు మహిళా సంఘాలు రాజకీయ విశ్లేషకులు పలువురు చర్చించుకుంటున్నారు.





# ఈ శివ క్షేత్రం నాడు వెలవెల.. నేడు భక్తులతో కళకళ



**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారగొండ వెంకటేష్ డిసెంబర్ 12:**

తెలంగాణ రాష్ట్రంలో%ఎ% వెలుతున్న ఆలయ కమిటీ చైర్మన్ కందూరు సుధాకర్ ను నియోజకవర్గ ప్రజలు, భక్తులు, పర్యాటకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత నాలుగైదు సంవత్సరాల క్రితం నల్లమల్లలో వెలసిన ఉమామహేశ్వర శివక్షేత్రానికి భక్తులు రావడానికి భక్తులు విలవిలలాడేదని, నేడు కందూరి సుధాకర్ చైర్మన్ అయినప్పటినుండి ఆలయ అభివృద్ధి రూపురేఖలు పూర్తిగా మార్చేశారన్నారు. శ్రీశైలం ఉత్తర ముఖ ద్వారంగా పిలువబడుతున్న ఉమామహేశ్వర క్షేత్రం గత నాలుగు సంవత్సరాల నుండి చైర్మన్ గా మూడుసార్లు ఎన్నికైన కందూరు సుధాకర్ హయాంలో తెలంగాణ రాష్ట్రంలోనే శరవేగంగా అభివృద్ధి పరుస్తూ పలువురు ప్రశంసలు పొందుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. అటు ప్రభుత్వం నుండి ఇటు తను ఆలయ అభివృద్ధి కి కృషి చేయడంతో దాతలు స్వయంగా ముందుకు వచ్చి అభివృద్ధిలో మేము భాగస్వామ్యం అవుతామ ని దాతలు విరాళంగా ఇవ్వడం జరుగుతుం దని చైర్మన్ కందూరి సుధాకర్ తెలిపారు.

భోగ మహేశ్వరం నుండి పాప నాశనం మన్ననూర్ గ్రామం పైకొండ వరకు గ్రైనేట్ల తో అద్భుత కట్టడలు.. ఉమామహేశ్వరం కొండ కింది భాగంలో ఉన్న భోగ మహేశ్వరం పురాతన ఆలయం నుండి దాదాపు పాప నాశనం వరకు 550 బెంగళూరు నుండి తీసుకొచ్చిన గ్రానైట్ బండలు మెట్ల సహాయంగా ఎవరు ఇబ్బందులు పడకుండా అవలీలగా చిన్న పెద్ద తేడా లేకుండా మెట్లను కట్టడం జరిగింది. పాప నాశనం నుండి మన్ననూరు ఎత్తైన గుట్ట వరకు 350 మెట్లను నిర్మించారు.

### ఆలయ అభివృద్ధికి టూరిజం ద్వారా పది కోట్లు..

ఆలయ అభివృద్ధి కోసం వచ్చిన పది కోట్లతో 900 మెట్లు, భక్తులకు, పర్యాటకులకు విశ్రాంతిభవనాలు, బెంగళూరు టైల్స్ పాప నాశనం వరకు, స్టీల్ రేడింగ్, ఒంటి ఏర్పాటుచేసి తెలంగాణ రాష్ట్రంలో పేరు ప్రఖ్యాతలు గాయించే విధంగా ఉమామహేశ్వర క్షేత్రాన్ని అన్ని ఆంగ్లతో తీర్చిదిద్దడం జరిగింది. దాతల సహకారంతో మరింత అభివృద్ధి కొనసాగుతుంది. ఉమామహేశ్వర క్షేత్రానికి వచ్చిన ప్రతి ఒక్కరు అభివృద్ధిని చూసి స్వామివారికి విరాళంగా తమకు తోచిన విధంగా ఇవ్వడంతో ఆలయ అభివృద్ధికి చేయూతనందిస్తున్నానని చైర్మన్ కందులు సుధాకర్ తెలిపారు. నూతన సహకా రంతో పార్కింగ్ షెడ్, అన్నదాన సత్రానికి షెడ్డు, లడ్డు, పులిహోర వంటివి చేపడుతున్నమని చైర్మన్ తెలిపారు. స్వామివారి కి 50 కేజీల ఇత్తడి తొడుగు దాతల సహకారంతోనే సాధ్యం అవుతుందన్నారు. మూ డు లక్షల 50 వేల రూపాయలతో జనరేటర్ అచ్చంపేట మార్కెట్ అసోసియేషన్ వాళ్లు డొనేట్ చేయడం జరిగిందన్నారు. శని ఆది సోమ వారాల్లో నిత్యం 600 నుండి 1000 వరకు అన్నదాన చేస్తున్నామన్నారు. గత రెండు సంవత్సరాల నుండి నిత్య అన్నదాన కార్యక్రమం ఉమామహేశ్వర క్షేత్రంలో సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు పర్యాటకులకు కడుపు నిండా భోజనం పెట్టడం ఎంతో తృప్తినిస్తుందని చైర్మన్ కందూరి సుధాకర్ అన్నారు. ప్రతి, శని, అది వారాల్లో శివ క్షేత్రానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారన్నారు. అన్నదానలో 600-1000 అన్నదానంలో పాల్గొంటున్నారన్నారు.














# ఘనంగా అయ్యప్ప స్వాముల మండల పూజ

**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) డిసెంబర్ 13:**

ఈ రోజు మిర్యాలగూడ పట్టణము అశోక్ నగర్ లో గల అయ్యప్ప స్వామీ వారి ఆలయం నందు జరిగిన అయ్యప్ప స్వాముల మండల పూజలో మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు గారు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామీ వారి అభిషేఖ కార్యక్రమమును నిర్వహించారు. ఈ కార్యక్రమములో వారితో పాటు అడవిదేవులపల్లి, దామరచర్ల మండల జడ్పీటీసిలు కుర్రా సేవ్యా నాయక్, అంగోతు లలిత హాతిరాం నాయక్, తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, రాష్ట్ర బి ఆర్ ఎస నాయకులు అన్నభిమోజు నాగార్జున చారి, అయ్యప్ప స్వామీ ఆలయ శాశ్వత చైర్మన్ ముక్కపాటి వెంకటేశ్వర రావు, మాశెట్టి శ్రీనివాస్, నాయుడు, గుడిపాటి నవీన్, రాము తదితరులు ఉన్నారు.




## మాజీ ఎంపిటిసికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్ నివాళులు



**మాడుగులపల్లి మండలం గంద్రవానిగూడెం (నేటి ఫోకస్ న్యూస్) డిసెంబర్ 13 :**

ఈరోజు మాడుగులపల్లి మండలం గంద్రవారిగూడెంకి చెందిన మాజీ ఎం పి టి సి చింతకుంట్ల వెంకటరెడ్డి గారి దశ దిన కర్మలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ నాయక్ మాడు గులపల్లి మండల జడ్ పి టీ సి పుల్లెంల సైదులు, మాడుగులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, సర్పంచి చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, కుక్కడం ఎం పి టి సి బట్టు రాధమ్మ మాధవరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోలగాని వెంకటేష్, ఎం పీ టీ సీ ల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి నగేష్, ఉపసర్పంచ్ నాగల క్ష్మి నాగరాజు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు వారి కుటుంబ సభ్యులుపాల్గొని వారికి శ్రద్ధాంజలి ఘటించి ఆత్మ శాంతించాలని కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని వేడుకున్నారు.

## నేడు ఉమామహేశ్వర క్షేత్రంలో అన్నదానం నిలిపివేత

**– ఆలయ కమిటీ ఈవో శ్రీనివాసులు**

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్న్యూస్)–చారకొండ వెంకటేష్, డిసెంబర్ 13:**

శ్రీశైలం ముఖద్వారంగా పిలవబడుతున్న శ్రీ ఉమామహేశ్వర క్షేత్రంలో నేడు ఒక్కరోజు అన్నదాన కార్యక్రమం నిలిపి వేయడం జరుగుతుందని ఆలయ కమిటీ ఈవో శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 14– 12 – 2023 రోజున శుభాకాంక్షలు ఎక్కువగా శుభకార్యాలు ఎక్కువగా ఉన్న సందర్భంగా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. తిరిగి 15వ. తేదీన యధావిధిగా అన్నదాన కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. భక్తులు గమనించి దేవాదాయ శాఖ వారికి సహకరించాలని కోరారు.




## నేటి నుంచి గుర్తింపు కార్డు ఉంటేనే
# మహిళలకు ఉచిత ప్రయాణం

- **ఆర్టీసీ బస్సులు గుర్తింపు కార్డు లేకుంటే ప్రయాణానికి అనుమతించబడదు**
- **బస్ కంట్రోల్ దగ్గర విస్తృతంగా ప్రచారం చేయండి**



**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి పోకస్ న్యూస్) చారగొండ వెంకటేష్– డిసెంబర్ 13:**

తెలంగాణ ఆర్టీసీ బస్సులో నేటి నుంచి మహిళలు ఉచితంగా ప్రయాణం చేయాలంటే ప్రతి ఒక్కరి దగ్గర ఓటర్, ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు లు ఉంటేనే బస్సులో ఉచిత ప్రయాణం చేయవచ్చునని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ అన్నారు. ఈ నాలుగింటిలో ఏ ఒక్కటి గుర్తింపు కార్డు బస్సు ఎక్కిన మహిళలు చూయిస్తే ఆర్టీసీలో ఉచిత ప్రయాణం పొందుతారన్నారు. నేటి నుంచి ఈ గుర్తింపు కార్డులు ఉన్నవారికి మాత్రమే ఉచిత ప్రయాణం ఉంటుందని తెలిపారు. ఉచిత ప్రయాణం కోసం మహిళలకు సంపూర్ణంగా అవగాహన కల్పించేందుకు నేటి నుంచి బస్ స్టాప్, పబ్లిక్ కేంద్రాల దగ్గర మైక్ తో అనౌన్స్మెంట్ చేయాలన్నారు. ఉచిత ప్రయాణం చేసే ప్రతి తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన గుర్తింపు కార్డును ప్రయాణించేవారు దగ్గర పెట్టుకోవాలన్నారు. గుర్తింపు కార్డును చూసి కండక్టరు ఉచిత ప్రయాణం కొనసాగేందుకు అనుమతి ఇస్తారని ఒక ప్రకటనలో తెలిపారు. ఫ్రీగా ప్రయాణించే ప్రతి మహిళలు గమనించి ఆర్టీసీ, కండక్టర్లకు డ్రైవర్లకు సహకరించాలని కోరారు.

## ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులతో
# మంత్రి జూపల్లి సమీక్ష సమావేశం

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ డిసెంబర్ 13:**

తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో బుధవారం ఎక్సైజ్ శాఖ ఉన్నత అధికారులతో రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురవస్తుశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు ప్రతి ఒక్కరు సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు



మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎక్సైజ్ శాఖ అధికారులు అక్రమ వ్యాపారం కొనసాగిస్తున్న వారిపై కొరడా నిలిపించాలన్నారు. రాష్ట్రంలో నాటు సారాను నియంత్రించాలన్నారు. ప్రతి ఒక్కరు సమన్వయంతో రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటును అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

నేటి ఫోకస్ న్యూస్
గురువారం 14, డిసెంబర్ 2023



## కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేసే చర్యలు ప్రారంభించాలి

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 13:

గత ప్రభుత్వం అనుసరించిన పలు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ఓడిపోయిన టిఆర్ఎస్ నిర్లక్ష్యం చేసిన కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పర్మినెంట్ చేసే చర్యలు ప్రారంభించాలని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఫ్ టీయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు.బుధవారం తొర్రూర్ లోని సిపిఐ (ఎంఎల్) ప్రజాపందా పార్టీ కార్యాలయంలో ఐఎఫ్ టియు తొర్రూర్ ఏరియా కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ఏరియా కమిటీ ఉపాధ్యక్షుడు రాయిశెట్టి రాజశేఖర్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన కొత్తపెల్లి రవి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాదిమంది కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు చాలీచాలని జీతాలతో అష్ట కష్టాలు అనుభవిస్తున్నారని అన్నారు. వారందరినీ పర్మినెంట్ చేయటానికి కావలసిన చర్యలకు నేటి నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ఉపక్రమించాలని కోరారు.ప్రధానంగా మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ,కస్తూరిభా గాంధీ నాన్ టీచింగ్ సిబ్బంది,మోడల్ స్కూల్స్ హాస్టల్ సిబ్బంది తో పాటు గా వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ వెంటనే పర్మినెంట్ చేయాలని అన్నారు.హమాలి అండ్ మిల్ ఆపరేటర్స్ కు ఉపాధి భద్రతతో కూడిన చట్టాన్ని తీసుకురావాలని కనీస వేతనం అమలయేటట్టు చర్యలు తీసుకోవాలని అన్నారు. స్కూల్ బస్సు, హైర్ బస్ డ్రైవర్స్, షాప్ వర్కర్స్,ఆటో,మోటార్,ట్రాక్టర్ డ్రైవర్స్ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి భవన నిర్మాణ కారికి కార్మికుల మాదిరిగా ఆయా కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు.భవన నిర్మాణ కార్మికులకు ఇస్తున్న వివిధ రకాల ప్రోత్సాహక నిధులను రెట్టింపు చేయాలని కొత్తపెల్లి రవి కోరారు.రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్ ప్రయాణాల వల్ల ఉపాధి కోల్పోతున్న లక్షలాదిమంది ఆటో కార్మికుల కు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆయన కోరారు.కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ బహుళ జాతి కంపెనీలకు అనుకూలంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని కోరారు.అసంఘటిత కార్మికులకు సమగ్ర ఉపాధి భద్రతతో కూడిన చట్టం చేయాలని లేదంటే తెలంగాణలో గత ప్రభుత్వానికి పట్టిన గతే కేంద్రంలోని బిజెపికి పడుతుందని కొత్తపెల్లి రవి హెచ్చరించారు.ఐఫ్ టీయూ తొర్రూర్ ఏరియా కమిటీ కార్యదర్శి ఎండి షరీఫ్,కోశాధికారి సేగ్గం వెంకన్న, కార్యవర్గ సభ్యులు బీసు సుధాకర్,గుండాల సోమ నరసయ్య,మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీ రామ్ పుల్లయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏర్పుల మహేందర్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పాడియా బీకు,బొమ్మరాబోయిన కుమార్, బీసు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గెలుపుతో యాదగిరిగుట్టలో ప్రత్యేక పూజలు చేసిన జల్లి మోహన్

ఉప్పల్ (నేటి ఫోకస్ న్యూస్) డిసెంబర్ 13:

ఉప్పల్ ఎమ్మెల్యేగా బండారి లక్ష్మారెడ్డి గెలిచిన సందర్భంగా చిలుక నగర్ డివిజన్ %దీ=ూ% సీనియర్ నాయకులు జల్లి మోహన్ ఈరెల్లి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అర్చన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ ఎమ్మెల్యే గా బండారి లక్ష్మారెడ్డి గెలిచినందుకు ప్రత్యేక పూజలు చేయడం జరిగిందని ఆయన అన్నారు ఉప్పల్ నియోజకవర్గం ప్రజలు మరియు నాయకులు బండారి లక్ష్మారెడ్డి భారీ మెజారిటీతో గెలిపించినందుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో చిలుక నగర్ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

- ప్రిన్సిపాల్ వ్యవహార శైలిపై ఆర్సిఓకు ఫిర్యాదు
- విద్యాబుద్ధులు నేర్పే ప్రిన్సిపాల్ అసభ్యకరమైన పాదజలం, కొట్టడంను తీవ్రంగా ఖండిస్తున్నాం
- మాలల చైతన్య సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మూల కేశవులు



ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్న్యూస్)-చారకొండ వెంకటేష్, డిసెంబర్ 13:

మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర తెలంగాణ బాలుర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ అబ్దుల్ రహీం వ్యవహార శైలి పై మాలల చైతన్య సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మూల కేశవులు తీవ్రంగా ఖండించారు. బుధవారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేవరకద్ర లో ఉన్న ఎస్సీ బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థులను ప్రిన్సిపల్ అబ్దుల్ రహీం ఏదో ఒక రకంగా విద్యార్థులను అసభ్యకరమైన పాదాజాలంతో దుర్భాషలాడుతూ, తన ఇష్టం వచ్చినట్టుగా కర్రలతో చితకబాదుతున్నారని ఆయన మండిపడ్డారు. ఇట్టి విషయంపై విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు వేధింపులపై మా దృష్టికి తీసుకురావడం పట్ల అక్కడ సందర్శించడం జరిగిందని రాష్ట్ర నాయకులు మూల కేశవులు అన్నారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి మంచి ప్రయోజకులను చేసే వృత్తిలో ఉండి ప్రిన్సిపాల్ విద్యార్థులపై దండన యాత్ర కొనసాగించడం పై పలువురు తీవ్రంగా మండిపడుతున్నారు. ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తున్న రహీం వ్యవహరిస్తున్న వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్సిఓ ఫారెన్స్ రాణికి ఫిర్యాదు చేయడం జరిగిందని మూల కేశవులు తెలిపారు. విద్యార్థులను మానసికంగా చిత్రహింసలకు గురి చేయడం గత పది పదిహేను రోజుల నుండి నిత్యం కొనసాగుతుందని ఆయన ఆరోపించారు. ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోకుంటే మా దళిత సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పత్తి యాదయ్య, మంత్రి వెంకట రాములు, శ్రీనివాసులు, విష్ణు, నరసింహ, రాజు, కాంతారావు లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ తపాలా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

- ఆ సమస్యలు పరిష్కరించేవరకు నిరవధిక సమ్మెను ఆపే ప్రసక్తే లేదు
- ఏఐజిడిఎస్యు తెలంగాణ సర్కిల్ ఉపాధ్యక్షుడు జి.శంకరయ్య, డివిజన్ అధ్యక్షుడు తడాకుల చెన్నకేశవులు



ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్న్యూస్)-చారకొండ వెంకటేష్ డిసెంబర్ 13:

గ్రామీణ ప్రాంతాల్లో ఉంటూ తపాలా శాఖలో నిత్యం పనిచేస్తున్న జిడిఎస్ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా జిడిఎస్, జె సి ఏ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా రెండో రోజు బుధవారం బునాగర్ కర్నూల్ ఉపతపాల కార్యాలయం, అదేవిధంగా అమ్రాబాద్ మండల కేంద్రంలోని తపాలా ఆఫీస్ ముందు గ్రామీణ తపాలా ఉద్యోగులు విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏ ఐ జి డి ఎస్ యు తెలంగాణ సర్కిల్ ఉపాధ్యక్షుడు జి. శంకరయ్య, వనపర్తి డివిజన్ అధ్యక్షుడు తడాకుల చెన్నకేశవులు మాట్లాడుతూ.. 2016 లో గ్రామీణ తపాలా ఉద్యోగుల పని పరిస్థితులు వేతనాల పరిశీలన కోసం నియమించబడిన కమలేష్ చంద్ర కమిటీ రిపోర్ట్ లోని సానుకూల అంశాలను అమలు పరచకుండా కాలయాపన చేసింది అన్నారు. డిపార్టుమెంటు కేంద్ర ప్రభుత్వం కావాలని గ్రామీణ తపాలా ఉద్యోగులను నిర్లక్ష్యం చేస్తుందని వారు ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామీణ ప్రాంతాల్లో 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వివిధ రకాల తపాలా సేవలు అందిస్తున్నారు అన్నారు. అదేవిధంగా ఆసరా పెన్షన్ డబ్బులు, ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు డబ్బులు, ఏఈపిఎస్ ద్వారా మినీ ఏటీఎంలా ప్రజల అవసరాలకు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సేవలు అందిస్తున్న మమ్మల్ని గుర్తించడం లేదన్నారు. కేవలం 4. 5 గంటలే పనిచేస్తున్న అదనపు ఉద్యోగులుగా గుర్తిస్తు తమకు తీరని అన్యాయం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జిడిఎస్ లకు 8 గంటలపని పెన్షన్ తో సహా అన్ని రకాల ప్రయోజనాలు కల్పించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కమలేష్ చంద్ర కమిటీ రిపోర్ట్ లో సూచించిన విధంగా సీనియర్ జిడిఎస్ లకు 12. 24 .36. సంవత్సరాలకు సర్వీస్ కు అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు చేస్తూ ఆర్థిక పరమైన ఉన్నతిని కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రూప్ ఇన్సూరెన్స్ రూ.5 లక్షలు గ్రాట్యుటీ రూ.5 లక్షలకు పెంచాలన్నారు. జిడిఎస్ సిబ్బంది సంవత్సరం లో 20 రోజులు ఇస్తున్న వేతనం కూడిన సెలవులను 180 రోజులు దాచుకొని నగదుగా మార్చుకుని సౌకర్యం కల్పించాలని కోరారు. జిడిఎస్ వారి కుటుంబ%శీ%, వారి కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యం కల్పించాలన్నారు. కమిటీ రిపోర్ట్ చేసిన విధంగా బన్సింగ్ విధానాన్ని అమలు పరచాలన్నా రు. ఎస్డీబిఎస్ లో జిడిఎస్ కాంట్రిబ్యూషన్ 10% మరో 10 శాతం కంట్రిబ్యూషన్ డిపార్ట్మెంట్ జమ చేసి తాత్కాలిక పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా కోరారు. రెగ్యులర్ జిడిఎస్ సెలవు పెట్టినప్పుడు వర్క్ లోడ్ తో సంబంధం లేకుండా సబ్సిట్యూట్ ను ఏర్పాటు చేసుకోవడానికి అనుమ తించాలన్నారు. ఇన్సెంటివ్ విధానాన్ని రద్దుచేసి ఐపిపిబి, ఆర్పిఎల్ఐ, పిఎల్ఐ, ఎన్ ఆర్ ఈ జి ఎస్ తో పాటు అన్ని రకాల సేవింగ్ పథకాలను పని భారంలోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు లక్ష్మీకాంత్, బాలాజీ, పరమేశ్వర్, రాములు, రమాదేవి, వెంకటమ్మ, వనజ, సునిత, మౌనిక, శ్రీలత, నఫీజ్ బేగం, మల్లేష్ , ఖాదర్, నాయుడు శివకుమార్, ప్రవీణ్, గోపాల్ రావు, కుర్మయ్య, నర్సింహ్మాస్వామి, శివ, రాములు, రామ్మూర్తి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.